వ్యాస కౌముది



## సాహిత్య నమూనాలు — వెల్చేరు చంద్రశేఖర్

### త్రిపురనేని గోపీచంద్ (పోస్టు చెయ్యని ఉత్తరాలు)

రచనా విధానంలోని ఈ రకమైన సడలింపు రచయితకు అనుభవం, వివేకం పెరగటంవల్ల వస్తుందని నేను అనుకుంటున్నాను. జీవితానుభవం ఎక్కువ అవుతున్న కొద్దీ మన దృష్టి ఎంత అసమగ్రమైందో మనకు తెలిసివస్తుంది. వివేకం హెచ్చినకొద్దీ మనం నమ్మినదానికంటే ఈ ప్రపంచంలో ఇంకో దృష్టి మసలటానికి వీల్లేదనే అహం నశిస్తుంది. అప్పుడు మనం ఏదో ఒక అర్ధసత్యాన్ని చదువరులమీద రుద్దలేం. ఆ స్థాయిలో జీవితాన్ని బహుభంగుల చిత్రీకరించి వూరుకోబుద్ధి అవుతుంది. అప్పుడు జీవితం మనం గీసుకున్న సరిహద్దులనుదాటి పొర్లుతుంది. మనం అనుసరించే విధానాన్ని కప్పివేసి ప్రవహిస్తుంది. దీనివల్ల విధాన వాదులకు, విధానం పలచబడినందుకు బాధ కలిగితే కలగవచ్చుగాని సాహిత్యానికిమాత్రం ఏలోటూ రాదు.

ఇది ఋజువు కాబడిన సత్యం.

“ ఇవాళ మనకున్న జ్ఞానం రేపు తప్పు అని తేలుతుందనుకోవటంకంటే, సంపూర్ణం కాదని తెలుస్తుందనుకోవటం నిజం. ఇప్పుడున్న జ్ఞానాన్ని నమ్మి పని చెయ్యబట్టి ఈజ్ఞానం అసంపూర్ణం అనే జ్ఞానాన్ని పొందగలుగుతున్నాం. అసంపూర్ణంగా వున్న జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నింపుకోవటమే అభివృద్ధి. జ్ఞానం అసంపూర్ణం గదా దానిజోలి మనకెందుకనుకుంటే, జ్ఞానమూలేదు: అభివృద్ధీలేదు.''

నాకు జీవితంమీద ఆశైతేవుందిగాని తెలివిగా బ్రతకటం చేతగాదు. అందుచేత బంధంమీద బంధం బంధంమీద బంధం చుట్టుకుంటూ వెళ్తుంటాను, చివరికి ఊపిరి సలపని పరిస్థితికి వస్తాను. చూశేవారందరూ ఆశవదులుకుంటారు; అయిపోయింది అనుకుంటారు. అప్పుడొక అద్భుతం జరుగుతుంది. ఎవ్వరో ఒకరు వీపున ఫెళ్ళున చరుస్తారు. నేను త్రుళ్ళిపడి లేస్తాను, వాళ్ళు విదిలించుకుంటాను. ఈ విదలింపుల జల్లులే నా పుస్తకాలు; అందులో ఇది ముఖ్యం.

ఆధునిక చై(తన్యతా) జీవిత విధానంలో ఆవేదన, అస్తవ్యస్తత, ఆందోళన, నిస్సహాయత, నిర్వీర్యత, ఏకాకితనం, ఇవేకాక బాహ్యంగా అధికార ప్రాబల్యం, ధనబలం, దగా దోపిడీ ఇవన్ని అసమర్దుడిలో ఉప్పెనలా కనిపిస్తాయి. అయితే వీటిని చెప్పడానికి గోపీచంద్ ఎన్నుకున్న సంఘటనలు,స్వగతాలు ఆశ్చర్యాన్ని కలిగిగిస్తాయి ఆలోచింపచేస్తాయి, వెనకపడి తరుముతాయి.

చిన్న ఉదాహరణ

సీతారామారావు కాఫీ తాగాడు, ప్రోప్రైటర్ దగ్గర కొచ్చి "యెంత?" అన్నాడు.

"అయిదణాలు" ప్రోప్రైటర్

"పావలాయిస్తే ఏమవుతుంది"

అంతలావు ప్రోప్రైటర్ బెదిరిపోయి చూస్తున్నాడు

"అటు సూర్యుడు ఇటు పోడుస్తాడా? మన దేశ ఆర్దిక విధానం తారుమారవుతుందా? ఆడవాళ్ళకు సమాన హక్కులోస్తయ్యా/ స్వరాజ్యం రాకుండా ఆగి పోతుందా? ఏమవుతుంది? అంటావు" అనడిగాడు సీతారాముడు."

పైన చెప్పిన సీతారామారావు సమాధానానికి కాఫీ ధరకి యెమీ సంబంధం లేదు. కాని పై సమాధానం యెంత వినోదం కలిగిస్తుందో, అంత ఆలోచనా రేపుతుంది. అయితే ఆ ఆలోచన ఏమిటి అన్నది ఎవరికి వాళ్ళే నిర్ణయించుకోవాలి. హేతువాదంలో వున్న డొల్లతనాన్ని, హేతువాదాన్ని తమ స్వార్ధం కోసం, ఎంత దుర్వినియోగం చేసింది, చెప్పకనే చెప్పాడు. ఎవరు దుర్వినియోగం చేసారు త్రిపురనేని రామస్వామి చౌదరి కాదా? కమ్యూనిస్టులు కాదా?

వీటికి తోడూ నీడలా మధ్యతరగతి ఆత్మవంచనా, దిగలాగుడు మనస్తత్వం, ఈజిగోయింగ్, పాఠకుడికి సెల్ఫ్ ఎక్స్ ప్లనేటరి, ఎవరు వివరించి చెప్పక్కరలేదు. అక్కడితొ ఆగదు నవల సినారె చెప్పినట్టు

మనిషి నడుస్తున్నాడు

తన నీడను చూసి

తానే జడుస్తున్నాడు

ఎవరినో వెన్నుపోటు పొడవబోయి

తనవెన్నుపూస విరిగి

తోక ముడుస్తున్నాడు




ఎందుకంటె అసమర్ధుని మానసికస్తితి ఎలావుందో గోపీచంద్ రాతల్లో చూద్దాం

నవలనుండి

“అతను ప్రస్తుతం ఇల్లు కదలటం లేదు. ఇంటి నాలుగు గోడలే అతని జీవితానికి సరిహద్దులయినై. అతని మనస్తత్వం పూర్తిగా మారిపోయిం ది. ఏదో పని వున్న ట్లు ఎప్పుడూ తిరిగేవాళ్ళ ని చూ స్తే ఒకప్పుడు నవ్వు, ఒకప్పుడు కోపం కలుగుతూ వుండేది.

అప్పుడప్పుడూ ఎవ్వ రైనా కనబడి “ఏం చేస్తున్నారు?” అని అడిగేవారు .

“ఏముంది చెయ్య టానికి?” అనేవాడు .

అంటే ఆయన “ఇక నా బాధ్యత యేమిటి” అని కఠినం గా ప్రశ్నించు కున్నాడు .

“పరిస్థితులు మార్చుకో”

“ఎలా మార్చను ? పరిస్థితులని మార్చు కోవాలంటే ముందు మార్చు కోవాలనే బుద్ధి కలగాలి. అలా బుద్ధి కలగాలంటే పరిస్థితు లు మారాలి – నేనేం చెయ్యను? దీనికి దారి యేది? ఎట్లా బయటపడాలి? ఈ పద్మ వ్యూహాన్ని ఛేదిం చటం ఎట్లా...”

విచిత్రం ఇప్పుడు పరిస్తితులు మారాయి అయినా బుద్ధిమారలేదు అందుకే తెరమరుగులో ఈ ఎర్రగోచి(పురాణం సీత) మేధావులు ఇంకా మేమే అంటూ కిచ కిచ లాడుతున్నారు.

ఇదొక అద్భుతమైన కంక్లుషన్, పరిస్తులు మారాలి, గోపీచంద్ బుద్ది మార్చుకున్నాడు. గోపీచంద్ కార్యోన్ముఖుడే!

అసమర్ధుడి ఆలోచన చూద్దామ్

ఇంతలా ఆలోచించినవాడు, ఏది చెయ్యడానికి ఇష్టపడడు. కార్యోన్ముఖుడు కాదు. తనలో వున్న నైరాశ్యం ఎలా కప్పిపుచ్చుకోవాలి అని ఆలోచిస్తాడు. దానికి తగ్గట్టు తర్కాన్ని ఎంచుకుంటాడు. ప్రస్తుత కమ్యునిస్టుల్లా!

అసమర్ధుని తర్కం

“ ఆలోచించి చూస్తే ఈ ప్రపంచంలో ఏముంది ఏం చెయ్యటానికి అయినా? ఈ ప్రపంచం అనుక్షణం మారుతూ వుంటుంది. కాని ఈ మార్పు ఎందుకో ఎవ్వరికీ అర్థం కాదు. ఈ మార్పుకి ఆదర్శం వున్నట్టు కనపడదు. ఇక మానవుడు చేసేది ఏమిటి? కొంతమంది. “సంఘ సంస్కరణ విప్లవం ” అంటూ తిరుగుతూ వుంటారు. ఏదో బ్రహ్మాండమైన పనిచేస్తున్నట్టు వాళ్ళు రొమ్ములు విరుచుకొని కేకలు వేసుకుంటూ తిరుగుతూ వుంటే, వాళ్ళని చూచిన కొద్దీ జాలి వేసేది. సీతారామారావుకి. ఏమిటి వీళ్ళు చేసేది? సంఘానికి పరిపక్వ దశ అనేది లేదు గదా! మరి దేనికోసం వీళ్ళ ఆర్భాటం? ఒక సమస్యని పరిష్కరిస్తే, ఆ సమస్యా పరిష్కారంలో నుంచే మరొక సమస్య పుట్టు కొస్తుందని పెద్దలు చెప్పుతున్నారు. ఇదే ప్రపంచ పరిణామం అని కూడా అంటున్నారు. కాబట్టి ఎప్పటి కప్పుడు మానవుల్ని బాధ పెట్టే సమస్య ఏదో ఒకటి వుంటూనే వుంటుంది. కొంతమంది మానవులు బాధపడుతూనే వుంటారు. ఇక వీళ్ళు చేసేదేమిటి? తమ్ము తాము మోసం చేసుకుంటున్నారా? ప్రజలను మోసం చేస్తున్నారా? మరి ఇంతమంది నాయకులు , ఇంతమంది మేధాసంపన్నులు, శాస్త్ర వేత్తలు ఉన్నారే ... వీళ్ళం తా ఈ సూత్రం తెలియకేనా ఇన్ని కష్టాలు పడుతున్నారు. ఈ ప్రశ్నకు అతనికి వెంటనే జవాబు దొరికిం ది.

ఆ జవాబు అంతా రాస్తే నవల చెప్పేసినట్టే అందుకు కొన్ని మాత్రమె కోట్ చేస్తాను. “ఇప్పుడున్న సంఘంలో బాధపడే వాళ్ళని చూచి ఉద్ధరిద్దామని బయల్దేరతారు. కొన్నాళ్ళకు తాము చేసే పని పట్ల ఏమీ లాభం లేదని తెలిసినప్పటికీ వెనక్కు తగ్గే అవకాశం వుండదు. లోకులకు యదార్థం చెప్పే ధైర్యం వుండదు.”

వందశాతం కరెక్ట్ ఆఖరికి వీళ్లు, కుహనా విప్లవకార్లుగానో, కుహనా సంస్కర్తలుగానో సెటిల్ అయిపోతారు. వీళ్ళు లిబరల్స్ అన్న టేగ్ తో సరిపెట్టుకుంటారు. ఎలా సరిపెట్టుకుంటారో చూద్దామ్. “మరొక దేశనాయకుడు తన కొడుకును ఇన్సూరెన్సు కంపెనీలో పెద్ద ఉద్యోగంలో ప్రవేశపెట్టాడు . తాము చేసే పనిలో, చెప్పే మాటల్లో తమకు నమ్మకముంటే ఈ పను లెందుకు చేస్తారు. ఆ దేశ నాయకులు .పైగా. “వాళ్ల యిష్టానికి విడిచి పెట్టాం ” అంటారు పైకి, కాని వాళ్లతో మాత్రం “మేం పడే కష్టాలు చూస్తూ వున్నావుగా.... తర్వాత నీ యిష్టం!” అంటారు. యిక వాళ్ళ యిష్టం ఏముంది.

ఈ రహస్యం తెలియని మూర్ఖులు, అమాయకులు, యేదో వాళ్ళకి ఆ సహాయం చేస్తున్నాం – ఈ సహాయం చేస్తున్నాం అని కష్టపడుతూ వుంటారు. కాని, అన్నీ తెలిసిన తనెందుకు పడాలి. తనకేం పట్టిం ది? అతనికి వీళ్ళంటేనే కాదు – సంతోషంగా కాలం గడిపే ఎవ్వర్ని చూచినా హాస్యాస్పదం గానే ఉం డేది. యేం చూసుకుని వాళ్ళంతా సంతోషపడుతున్నారో అర్ధం అయ్యేది కాదు . “కుర్రాళ్ళు, అమాయకులు ” అనుకునేవాడు. ఒకప్పుడు రామయ్య తాత తనకు చెప్పిన మాటలే తను యిప్పుడు యితరులకు చెప్పటం మొదలు పెట్టాడు . వాళ్ళే మన్నా అంటే “ఒకప్పుడు నేను యిట్లానే అనుకున్న వాణ్ని ” అనేవాడు. ఒకప్పుడు తనకు తన స్నేహితులు చెప్పిన మాటలే ఇప్పుడతను ఇతర్లకు చెపుతున్నాడు.

మరి ఇంతమంది నాయకులు, ఇంతమంది మేధాసంపన్నులు, శాస్త్ర వేత్తలు ఉన్నారే--- వీళ్ళంతా ఈసూత్రం తెలియకేనా ఇన్ని కష్టాలు పడుతున్నారు. ఈ ప్రశ్నకు అతనికి వెంటనే జవాబు దొరికింది!. ఈ జవాబు వాళ్ళకి విచిత్రం గా కనిపించేది. వాళ్ళు ఒక్క క్షణం నిలబడి ఆలోచించుకోరు, ఆలోచించుకుంటే వాళ్ళకీ తెలుస్తుంది. వాళ్ళు అజ్ఞానులు. ఈ ప్రపంచం అజ్ఞానులకోసం చెయ్యబడ్డదే అవటం వల్ల వాళ్ళు సుఖపడు తున్నారు. హాయిగా జీవితం గడుపుతున్నారు ." అంతేగాని ఆలోచించి చూస్తే ఈ కుర్రతనంలో ఉబలాటం కొద్దీ సంఘానికి సేవ చేయాలని బయల్దేరతారు. ఇప్పుడున్న సంఘంలో బాధపడేవాళ్ళని చూచి ఉద్ధరిద్దామని బయల్దేరతారు. కొన్నాళ్ళకు తాము చేసే పనిపట్ల ఏమీ లాభం లేదని తెలిసినప్పటికీ వెనక్కు తగ్గే అవకాశం వుండదు . లోకులకు యదార్ధం చెప్పే ధైర్యం వుండదు. చచ్చే వరకు తమకు నమ్మకం లేకపోయనా "సంఘ సంస్కరణ", "విప్లవం " అంటూనే వుంటారు. ఈ మాటకు అతనికి కోపం వొచ్చేది. యోగిని అయిం తర్వాత చింతామణి పాడిన సీసపద్యం పాడబుద్ధి అయ్యేది. "ఇది ముక్కు అను కుంటున్నారేమో –కాదు , జలుబు చేసినప్పుడు చూడండి. ఇవి కళ్ళు అనుకుం టున్నారేమో? కాదు రెండు తూట్లు. ఇవిస్తనాలు అనుకుంటున్నారేమో–కాదు –మాంసపు ముద్దలు. ఇది మన్మధస్థానం అనుకుంటున్నారేమో–కాదు–తోలుబొక్క!"

ఈ సంఘ సంస్కర్తలని వేశ్యలతో పోల్చాడా? గోపీచంద్. మెరుగుల్ని వాటి మరుగున వున్న నిజాల్ని అర్ధం చేసుకోమంతున్నాడు.

చింతామణి పద్యం

చమురు జిడ్డు మొగంబు చంద్రబింబంచు

పుసికన్నులనుచు దమ్మి పూవులనుచు

జీమిడిముక్కు విచ్చిన నువు బువంచు

వాలు చూపులు విరికోలలనుచు

దొల్లు పెదవి తేనెజొబ్బిలిగని యంచు

పాలతిత్తులు పూలబంతులనుచు

కంపుతోడల నటి కంబంబులనుచు

చీడ పాదంబులు చివురు లనుచు

రక్త మాంస పురీష మూత్రముల పాత్ర

మేలిమి పసిండి బొమ్మంచు మేరుపటంచు

సజ్జులగువారు మొహందులగుచు దలంతు

రంతియే గాక సౌందర్య మనంగ గలదే

విచిత్రం ఏమిటంటే ఆదర్శంనుండి వీళ్ళకి ఎప్పుడూ స్వాతంత్రం రాదు. అది తెలుసుకోలేక ఆత్మహత్య చేసుకుంటారు(కొందరు చేసుకుందామని అనుకుంటారు జీవితంలో చాలాసార్లు) కొందరు (విముక్తిపొందుతారు, కానీ అదిసరైన మార్గంకాదేమో) ఇక్కడ సీతారామారావుకూడా అఖరని అదే చేస్తాడు. అంటే తనలో సీతారామారావుని చంపి గోపీచందు బయట పడ్డాడా?

ఆదర్శం నుండి విముక్తి, ఆలోచనా విధానంలో నిజాయితీ లేకపోతే ఆత్మ ఘోషిస్తుంది, తప్పదు!

“మిధ్య ..మిధ్య ...అంతా మిధ్య..... మిధ్య (కాబట్టే) కనుకనే ఎటు తిప్పి చెప్పడానికైనా వీలవుతుంది.”

ఈ వొక్కమాటతో తన హేతువాదపు మనస్తత్వపు నమూనా తప్పుఅనే నిర్ణయానికి వచ్చేసాడు గోపీచంద్.




మూడవ భాగం వుంది